# పెండ్లి ఏడ్పులు, పెండ్లి వస్తువుల జాబితా

నల్గొండ జిల్లా చందుపట్ల గ్రామ వాస్తవ్యులయిన శ్రీ రాఘవాచార్యులు గారు ఉద్దండ సంస్కృతాంధ్రభాషా పండితులు. వారు చెప్పిన మెరుపు తునకల వంటి కొన్ని పద్యమాలికా సుమాలు ఇప్పుడు చూద్దామా?

## పెండ్లి ఏడ్పులు

సంభావనేదంచు సకల బ్రాహ్మణులేడ్వ
తాంబూలమేదంచు తరుణులేడ్వ
బాజాభజంత్రీలు బత్తెంబునకు ఏడ్వ
పప్పుకూటికి పెండ్లి బాపడేడ్వ
రెండవ పెండ్లంచు పెండ్లికూతురు నేడ్వ
పోరి చిన్నదని పెండ్లి పోరడేడ్వ
వచ్చిన చుట్టాలు ఫలహారములకేడ్వ
ముత్తైదులందరు బొట్టుకేడ్వ
చావు పెండ్లని డప్పు చాటువారలు నేడ్వ
బ్రతకు పీంగును మోయ రజకులేడ్వ

ఇలా గొప్పగా నడుస్తుంది ఈ పద్యం



మాగంటి వంశీ మోహన్ www.maganti.org contact@maganti.org

PDF created with pdfFactory trial version www.pdffactory.com

వివాహానికి అవసరమయ్యే సర్వ వస్తువుల జాబితా కోసం ఒక
సీసమాలిక అల్లిన ఘన కవి పేరు

శ్రీ చందుపట్ల పురీ జానకీరామ
కరుణాకటాక్ష వీక్షణముచేత
పెండ్లిండ్లకును దెచ్చు వివిధ వస్తువులన్ని
మరచిపోదురటంచు మదిని దలచి
గూర్చి చెప్పెద మర్త్యకోటికి తెలియంగ
భాసురంబగు నొక్క సీసమాల
శ్రీ పెరంబుదూరు శ్రీరాఘవాచార్యుండ

పసుపు, కుంకుమ, కాచు, భాగములును
బుక్కాగులా, ల్కాంతి పుష్పజాతంబును
బాదామి ఖర్జూరపండ్లు, ద్రాక్ష
సారపల్కులు, పంచదార, కొబ్బరి, గసా
లల్లంబు, కొత్తిమిరుల్లి, గడ్డ
మిర్చి, మంచింగువ, మెంతులు, మిర్యాలు,
జీలకఱ్ఱావాలు, చింతపండు,
ధన్యాలు, షాజీర, దాల్చిని, జాపత్రి,
వాము, బెల్లంబు లవంగములును,


PDF created with pdfFactory trial version www.pdffactory.com

ఉప్పు, బియ్యము, శంగపప్పు మినుములు, పెసల్,
నువ్వులు, గోధుమల్, నూనె, నెయ్యి,
కందిపప్పును, జాజికాయ, తేనెయు, గ్యాసు
నూనె, వెల్లుల్లియు, సాన, చెక్క,
తమలపాకులు, చిరాతల మసాలయు, నూదు
బత్తీలు, నేలకుల్, పైడిపత్రి
హారతికర్పూర, మత్తరు, పన్నీరు,
సెంటు, సబ్బులు, క్రొత్తజీడిపల్కు,
లద్ధముల్, తెలిమడ్పుల మర కాటుకడబ్బి
చిన్నగ్గిపెట్టెలు సున్నిపిండి
మానుగ కొబ్బరినూనె, సీకాయల -
పొడి, సోల, చీపురు పొడుగు సుత్లి
తాటచాపలు, కత్తిపీటా, ముదము శొంఠి
కత్తెర నిప్పు కొంగ్రొత్త పిలువ
చీరలు, రవికలు సిల్కు జాకెట్లును
చెడ్డీలు, లంగాలు, చెక్క బొమ్మ,
దువ్వెన, ల్పట్టుంచు దోవతుల్, చేటలు
మొంటెలు, మధుపర్కమును, దుశాల
శెల్లాలు, పాగాలు, చిత్రమౌ తెరబట్ట
లాల్చీలు దస్తి, పల్చని తువాలు,
మట్టెయ, ల్గోలుసులు, మంగళసూత్రంబు,
నుత్తరజందెంబు లుంగరములు



PDF created with pdfFactory trial version www.pdffactory.com

నాణ్యమౌ నొక ప్రధానపు వంకు కుంకుళ్ళు,
మణి మయ స్వర్ణభూషణము లలర
కుండలు, ముంతలు, కుందెన, పేరుపుత్,
పాలకి మూకుళ్ళు, ప్రమిద జోళ్ళు,
పంటి పుల్లలు, బొగ్గ, వాసాలు, గుంజబు
బొక్కెన, చేత్రాడు, పుట్ట మన్ను,
తడకలు, కమ్మలు, త్రాళ్ళు, పూతల మన్ను,
వంటకట్టెలు, గడ్డి, పాళు, పెరుగు,
పాలగంపలు, మోమిబత్తీల్లు, దివిటీలు,
చుట్టీలు, కందిళ్ళు, సున్న మగరు
మామిడాకులు, తలంబ్రాలు, సమిధలు, జాజు
కాణి విస్తళ్ళును, కంకణములు
నిత్తడిశెమ్మెలు, వత్తులు ధూమ్ర ప
త్రంబును, సిరిదెట్లు, దారపుండ
లును, నవధాన్యంబులును, పెండ్లిపీటయు,
పిడక, తెరువును, గద్దెపీట, దర్భ
కొట్టంపురోకళ్ళు, కుదురు విసుఱ్ఱాయి,
పసగల్గు జరివెల్గు, భాషికములు,
కులదేవతార్పక కుజుశాఖ, నల్గున
కలుకదీర్పగ పాదుకలును, దూడ
తగులు, గొంగడి, గొడ్గు, తాంబూలమును, చెంబు
కుందులు పళ్ళెంబు బిందె వంట



PDF created with pdfFactory trial version www.pdffactory.com

పాత్ర లన్నము వార్చు పట్టు, రకాలయిన
ఫలహార ములు మంత్రబ్రాహ్మణుండు,
వంటజేసెడివారు, గంటెలు, చెంచాలు
కూరగాయలు చూచి కోయువారు
బాజా భజంత్రీలు, పల్లకీ మేళంబు
డప్పులు, కొమ్ము తాళ ములజోడు
బ్రాహ్మణాశీర్వాద వాక్కులు తోడుగా
నాడుబిడ్డల మంగళారతులును.
స్టూలు, కుర్చీలు, మేజులు, కప్పుసాసర్లు
టీగాచు గిన్నె తట్టియలు గ్లాసు
లును కనుకింపు భోజనశాల చెత్త
చెదారంబు సరిజేయ దగిన జనులు.
మురిప మొసగగ సుముహూర్త మునకు పెండ్లి
జేయ సత్కీర్తి గలుగు మపాయమెరిగి
సద్గుణోల్లాస నత భక్త జన విలాస
స్వర్ణమయవాస! శ్రీచందుపట్లవాస!

స్థూలంగా లెఖ్ఖ చూస్తే రెండువందల పాతిక వరకు వస్తువులు ఈ సీసమాలికలో సుమాలయి సౌరభం పెదజల్లుతూ ఉన్నాయి. ఇలాంటి పద్యం ఆశువుగా చెప్పిన కవిగారికి సహస్రకోటి వందనాలు.

Keywords: peLLi vastuvulu, penDli vastuvulu, peLLi EDpulu, penDli EDupulu, SrI rAghavAcAryula vAru, sIsamAlika padyamulu, sIsa padyam, chandupaTla grAmam, nalgonDa jillA kavulu, kavitalu



PDF created with pdfFactory trial version www.pdffactory.com